# పలు పోస్టుల రాతపరీక్షల తేదీలు ఖరారు

- అక్టోబరు 8 నుంచి ఆరోగ్య, మెడికల్, అటవీ శాఖల పోస్టులకు పరీక్షలు
- వెబ్‌సైట్‌లో 2,345 పోస్టుల నోటిఫికేషన్లను ఉంచిన టీఎస్‌పీఎస్సీ

సాక్షి, హైదరాబాద్: వైద్య ఆరోగ్యశాఖ, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్, అటవీ శాఖలలో 2,345 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేసిన టీఎస్‌పీఎస్సీ ఆయా పోస్టులకు నిర్వహించే రాత పరీక్ష తేదీలను ఖరారు చేసింది. అక్టోబరు 8నుంచి ఈ పరీక్షలను నిర్వహించనుంది. ఈ మేరకు పోస్టుల వారీగా పూర్తి స్థాయి నోటిఫికేషన్లను అందుబాటులోకి తెచ్చింది. ఈ పరీక్షలను ఆన్‌లైన్‌లో (కంప్యూ టర్ ఆధారిత పరీక్ష) లేదా రాత పరీక్షగా నిర్వహిస్తామని పేర్కొంది. ఈ నెల 21, 22 తేదీల్లో ప్రారంభమయ్యే దరఖాస్తుల కోసం అభ్యర్థులు వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించింది.

## పోస్టుల వారీగా పరీక్ష తేదీలు..

| పోస్టు | పరీక్ష తేదీ |
|---|---|
| సివిల్ అసిస్టెంట్ సర్జన్ | 8-10-2017 |
| డెంటల్ అసిస్టెంట్ సర్జన్ | 8-10-2017 |
| లెక్చరర్స్ ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిసిస్ట్స్ | 8-10-2017 |
| అసిస్టెంట్ ఫిజియోథెరపిస్టు | 8-10-2017 |
| ట్యూటర్స్ ఇన్ డీఎంఈ | 14-10-2017 |
| ఫారెస్టు రేంజ్ ఆఫీసర్స్ | 14-10-2017 |
| ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్స్ | 22-10-2017 |
| సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్టు) | 22-10-2017 |
| ఫారెస్టు బీట్ ఆఫీసర్స్ | 29-10-2017. |